గజ్వేల్ : కేసరి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, నాయకులు

గజ్వేల్ అర్బన్ : విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, పాలకవర్గ సభ్యులు

కొండపాక : దుద్దెడలో స్వయంభూ శంభు ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఎంపీ కోలుకోవాలని ప్రార్థనలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు
- దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలువాలని దేవుడిని వేడుకున్న పార్టీ శ్రేణులు

గజ్వేల్, అక్టోబర్ 31 : కత్తి దాడికి గురై దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మంగళవారం కేసరి హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు మాట్లాడుతూ దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని, ఆయన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక దాడి చేయించారన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, ప్రతిపక్షాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లేశం, రైతుబంధు సమితి సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రవీందర్‌రావు, కృష్ణ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గొడుగు స్వామి, వెంకటేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

గజ్వేల్ అర్బన్‌లో..

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 31 : కత్తిపోటుతో ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని గజ్వేల్ మహంకాళి ఆలయంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర వహించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకుని దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందాలని మహంకాళి అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, బబ్బూరి రజిత, అల్వాల బాలేశ్, నాయకులు దుర్గాప్రసాద్, మల్లేశం, రవీందర్, శ్రీధర్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, నిమ్మ రమేశ్, రాచకొండ శ్రీనివాస్, కాముని మురళి, ఉత్తునూరి సంపత్, రవిగౌడ్, వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 31 : హత్యాయత్నానికి గురైన బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఉమ్మడి కొండపాక మండలం దుద్దెడ, మర్పడగ, కుకునూరుపల్లి గ్రామాల్లోని ఆలయాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్యయాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మాజీ ఎంపీపీ అనంతుల పద్మానరేందర్, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేశ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ములుగులో..

ములుగు, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోరుకోవాలని ములుగు జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మాఅర్జున్‌గౌడ్ దంపతులు పూజలు చేశారు. ములుగు మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని దుబ్బాక ఎమెల్యేగా గెలుపొందాలని దేవుడిని వేడుకున్నట్లు వారు తెలిపారు.

జగదేవ్‌పూర్‌లో..

జగదేవ్‌పూర్, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలంలోని జంగంరెడ్డిపల్లె రామునిబండ దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశంగౌడ్, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కొండపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కవిత, సర్పంచ్ యాదవరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, నాయకులు పాల్గొన్నారు.

ములుగు : స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీటీసీ జయమ్మాఅర్జున్‌గౌడ్ దంపతులు

జగదేవ్‌పూర్ : రామునిబండ దేవాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎంపీ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 31 : ఏసుక్రీస్తు దయతో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకుని, దుబ్బాక ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించాలని పాస్టర్లు కోరుకున్నారు. పట్టణంలో మమ్రే చర్చిలో ఏఎంసీ డైరెక్టర్ రూబెన్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో నియోజకవర్గ పాస్టర్లు, క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు యాకూబ్, గౌరవాధ్యక్షుడు బాపురెడ్డి, కార్యదర్శి మాణిక్యరావు, కోశాధికారి జయంత్, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి జేమ్స్, వర్కింగ్ ప్రెసిడెంట్ యోహాన్, కన్వీనర్ జయరాజు, వివిధ మండలాల ఇన్‌చార్జిలు, పాస్టర్లు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు, క్రిస్టియన్లు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

గజ్వేల్, అక్టోబర్ 31 : గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వంద మంది యువకులు, కార్యకర్తలు ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క అహ్మదీపూర్ గ్రామంలోనే కోట్లాది రూపాయల నిధులుతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో గజ్వేల్‌ను మరింతగా అభివృద్ధి చేసుకునేలా ప్రతిఒక్కరూ బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు నిజాం, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరుతున్న అహ్మదీపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

- అభివృద్ధిలో దేశానికే ఆదర్శం తెలంగాణ
- బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి

ములుగు, అక్టోబర్ 31 : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం ములుగు మండల పరిధిలోని కొత్తూరులో ఎంపీపీ పెద్దబాల్ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మాఅర్జున్‌గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఓ హోటల్‌కు వెళ్లిన డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి స్వయంగా దోశలు వేసి పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సమైక్య రాష్ట్రంలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేవన్నారు. 10 ఏండ్ల సీఎం కేసీఆర్ పాలనతో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని మళ్లీ అధికారంలో నిలబెడతాయన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ లక్ష ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రచారంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ వీరన్నగారి దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాబుగౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, రైతుబంతు సమితి కో-ఆర్టినేటర్ నర్సింహారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, బీసీ సెల్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

ముడుపు కట్టిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 31 : కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి మంగళవారం ముడుపు కట్టారు. కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోళి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో అంగడిపేట హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ పథకాలు

జగదేవ్‌పూర్, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు గడపగడపకూ తీసుకెళ్లాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కొండపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జంగంరెడ్డిపల్లె, కొండపోచమ్మ, తీగుల్‌నర్సాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామన్నారు. ప్రచారంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.